

## పురుషులతో సమానంగా విధులు నిర్వర్తించాలి

పోలీస్ అధికారులు, సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆర్‌బీవీఆర్ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 2 ఆగస్టు 2025 | ■ 12 పేజీలు


# హృదయ వేదన!

## భయపెడుతున్న.. గుండెపోట్లు..

చావు.. పట్టుకలు దైవాదీనం అంటారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. చావు ఎటువైపు నుంచి ఎలా వస్తుందో కూడా తెలియదు. కొన్ని సంఘటనలు చూస్తే కలో నిజమో అర్థం కాని పరిస్థితి. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు ఎవరు ఎప్పుడు ఎలా చనిపోతున్నారో చెప్పలేని పరిస్థితి. వయసుతో సంబంధం లేకుండా ముంచుకొస్తున్న కార్డియాక్ అరెస్ట్.. ప్రాణాల్ని బలితీసుకుంటోంది. గుండెపోటుతో ఎవరైనా మరణించారు అనే వార్త వినగానే చాలా మందిలో కలవరం మొదలవుతోంది. ఎవరికైనా గుండెపోటు వచ్చిందంటే చాలు.. తమకూ ఏదో అయిపోతుందని ఆస్పత్రి బాట పడుతున్నారు. ఊబకాయం, గతంలో ఉన్న శారీరక శ్రమ లేకపోవడం, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఎక్కువ మందిలో ఆందోళనకు కారణమవుతోంది. ఆహార నియమాలను పాటిస్తూ.. వైద్య సలహాలు పాటిస్తే.. ఎలాంటి సమస్య ఉండబోదని వైద్యులు చెబుతున్నారు.

■ ప్రభాత సమాచారం
ఆదిలాబాద్

- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- రోజు రోజుకూ పెరుగుతున్న ఆధునిక వైద్య సదుపాయాలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా

7 లో

**లయ తప్పుతున్న లబ్‌డబ్**

3



## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

- ఎరువులను బ్లాక్ చేసిన, అక్రమంగా విక్రయించిన కఠిన చర్యలు తప్పవు..
- రోజు స్టాక్ బోర్డులను ప్రదర్శించాలి ■ గడువు తీరిన ఎరువులు విక్రయించవద్దు

రైతులకు అవసరమైన అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. దుకాణంలో ఏర్పాటు చేసిన స్టాక్ బోర్డును పరిశీ లించారు. ఎరువుల దుకాణంలో ప్రతిరోజు రైతులకు అందుబాటులో ఉన్న యూరియా, ఎరువుల వివరాలు అర్థమయ్యేలా స్టాక్ బోర్డులను ప్రదర్శించాలన్నారు.

## గోదావరి జలాలపై ఆంధ్ర పాలకుల కుట్రలు

- బనకచర్ల కుట్రలు తిప్పికొడుతాం
- మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు..
- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సాగునీటి నిపుణుడు ప్రకాశ్
- హాజరైన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు-11



## అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

12



- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు అవుతుందని ఎమ్మెలే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క టిగా ప్రతీ పథకం పేదల కోసం అమలు చేస్తామన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి పల్లె దవాఖానాలో విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గంగిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, పథకం లబ్ధి పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు అవుతాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, పరిసరాలతో పాటు అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు.



విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్ బినామీ పేర్లతో కోట్ల ఆస్తులు కబ్జా చేసారు

## మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే పాలశంకర్ బినామీ పేర్లతో కోట్ల ఆస్తులు కబ్జా చేశారని కాంగ్రెస్ నాయకులు మీడియా ముందు ప్రస్తావించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి పాయల్ శంకర్ మనవాడే అని ప్రస్తావించడంతోనే కాంగ్రెస్ బిజెపి ఒక్కటే అనడానికి నిదర్శనంగా నిలుస్తుంద మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తాదుగా మారి సీఎం రేవంత్ రెడ్డి ని పొగడ్తల్లో ముంచేయడం విడ్డూరంగా ఉందన్నారు.. బేల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, కార్యకర్తల్లో దిశా నిర్దేశం చేశారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం నర పూర్తీ అయిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా సంపూర్తిగా అమలు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అన్నారు.నూతన రేషన్ కార్డులు అంటూ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం బెల్లం రాసి చోద్యం చూస్తుందని ఎద్దేవా చేశారు.. కనీసం బియ్యం ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో రౌతు మనోహర్, సతీష్ పవర్, ప్రమోద్ రెడ్డి, వ్యాసం నర్సింగరావు, ప్రహ్లాద్, గంభీర్ ఠాక్రే, విప్పిన్ కోడె, తదితరులు పాల్గొన్నారు.





# అందరూ బాగుండాలని సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**లక్షెట్టిపేట, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
అందరూ సుఖశాంతులతో బాగుండాలని సదుద్దేశంతోనే ఈ శ్రావణమాసంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. శ్రావణమాసం అంటేనే భక్తిశ్రద్ధలతో గడిపే మాసం. ప్రతి ఒక్కరు ఆ దేవి కృపతో ధన, ధాన్యాలతో సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించారు. లక్షెట్టిపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక మండపంలో అష్టలక్ష్మిలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మహిళలు లలిత పారాయణం చేసిన అనంతరం వేద పండితులచే వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజలను నిర్వహించారు. కార్యక్రమానంతరం ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు భక్తి శ్రద్ధలతో ఈ సామూహిక వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. లక్కి డిప్ విజేతలు అయిన పల్లెర్ల పద్మ, చంద్రకళలకు బహుమతిగా చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మైలారపు సుధాకర్, పల్లెర్ల మహేందర్ , తాటికొండ శ్రీనివాస్, పల్లెర్ల శ్రీనివాస్, పాలకుర్తి లచ్చన్న , కొత్త అనిల్, గుండ సంతోష్, గంప రాజేశం ,ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందుల సాహితి, కాసం స్వప్న ,అక్కినపల్లి రాధిక, ఎనగందుల శరణ్య, బొల్లం హిమ బిందు, దీపిక, రమాదేవి, ఇందిర, బొద్దుకూరి సంధ్య, రావిసుమ పాల్గొన్నారు.



# దేవాలయాలకు ప్రత్యేక బస్సు సర్వీసు

**నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
టీజీ ఆర్టీసీ నిర్మల్ డిపో ద్వారా మహారాష్ట్రలోని భద్ర మారుతి అనుమానాలయం విగ్నేశ్వర ఆలయాలకు ఈనెల 15 ప్రత్యేక బస్సు సర్వీస్ నడుపుతున్నట్టు డిఎం పండరీ తెలిపారు. నిర్మల్ నుంచి బయలుదేరిన ఈ బస్సు మహారాష్ట్రలోని వివిధ దేవాలయాలను సందర్శించుకుని మూడు రోజుల్లో తిరిగి నిర్మల్ చేరుకుంటుందని వివరించారు. పెద్దలకు 2000 ఛార్జ్ ఉంటుందని ప్రయాణం చేసేవారు ఫోన్ నెంబర్ 9959226003, 7382842582 నంబర్లను సంప్రదించాలని డిఎం సూచించారు.

# అన్నాభావు సాఠె జయంతి

**జైనూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
భోసారా గ్రామంలో డా. సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠె 105వ జయంతి వేడుకలను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా అందరు అన్నాభావు సాఠె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. మాంగ్ సమాజ్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు మొహాలే దత్తా మాంగ్ మాట్లాడుతూ అన్నాభావు సాఠె మార్గంలో అందరి నడవాలని, అలాగే తహశీల్దార్ కార్యాలయం ద్వారా మాంగ్ కులానికి వెంటనే కుల ధ్రువీకరణ పత్రం జారీచేయాలని, వెనుకబడిన మాంగ్ సమాజ్ అభివృద్ధికి ప్రత్యేక మాంగ్ సమాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పిల్లలు చదువుకోవడానికి గురుకులాల్లో ప్రత్యేక సీట్లు కేటాయించాలి, ఏజెన్సీలో నివసించే మాంగ్ ప్రజలకు



పాత పహాణి పత్రాల ఆధారంగా రైతులకు లభించే అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మే త విశ్వనాత్ రావ్,ఎక్స చైర్మన్ కొడప హను పటేల్,అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు బాబాసాహెబ్, కొమురం భీమ్ పుల్లటి విజయ్, ధదేకర్ శివానంద, కొటంబే గుణ్వంత్, మోహలే భారత్, శ్యాం, పుల్లరే సోపాన్రావ్ కోటంబే శ్రీహరి పోలే భజరంగ్ పుల్లారే మరోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు పోలీసుల ఆర్థిక సాయం అందజేత

**ఆసిఫాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
“పోలీసులు మీకోసం” కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమార స్వామి గార్ల ఆదేశాల మేరకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందించిన దహెగాం పోలీసులు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం పోలీస్ స్టేషన్ పరిధిలో, వర్షాకాలం ప్రభావంతో పాటు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక మహిళకు దహెగాం ఎస్.ఐ విక్రమ్ గారు స్పందించి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం ను పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి అందించారు.





# రైతులకు అవసరమైన అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలి

## ఎరువులను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తప్పవు
## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం సారంగాపూర్ మండలం చించోలి.బి గ్రామం లోని డిసిఎంఎస్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఏర్పాటు చేసిన స్టాక్ బోర్డును పరిశీలించారు. తప్పకుండా ప్రతిరోజు రైతులకు ఎరువుల దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా ఇతర ఎరువుల వివరాలు అర్థమయ్యేలా స్పష్టంగా స్టాక్ బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఎరువులు అమ్మకానికి సంబంధించి రసీదులను తనిఖీ చేశారు. అన్ని రసీదులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ, గడువు తీరిన ఎరువులను విక్రయించవద్దని హెచ్చరించారు. గ్రామానికి చెందిన పలువురు రైతులతో మాట్లాడుతూ, రైతులు సాగు చేస్తున్న పంటలు, వారికి అవసరమైన ఎరువుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాలలో అన్ని పంటలకు సరిపడిన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వారికి చెప్పారు. ఎరువుల విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. పంటలకు అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులను వేయాలన్నారు. అధిక యూరియా వేయడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందనేది అపోహ మాత్రమే అని చెప్పారు. అధిక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుందని వివరించారు. అనంతరం సారంగాపూర్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణంలోని స్టాక్ బోర్డును పరిశీలించారు. యూరియా, డిఏపి అమ్మకాలకు సంబంధించిన రసీదులను పరిశీలించి, ప్రతి అమ్మకానికి సంబంధించిన రసీదును సంబంధిత రైతుకు కచ్చితంగా అందించాలని అన్నారు. పురుగుల మందు లేబుళ్లను పరిశీలించి, గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే పురుగుల మందులను మాత్రమే



రైతులకు విక్రయించాలని అన్నారు. గడువు తీరిన, నకిలీ మందులను విక్రయించవద్దని అన్నారు. సంబంధిత అధికారులు అంతా ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అన్నాభావు సాఠె జయంతి

**బజార్‌హత్నూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
మండలంలోని భోసారా గ్రామంలో డా సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠె 105వ జయంతి వేడుకలను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని చిన్న పెద్ద తేడాలేకుండా అన్నాభావు సాఠె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. మాంగ్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గాడేకర్ పరశురామ్ మాంగ్ మాట్లాడుతూ అన్నాభావు సాఠె మార్గంలో అందరు నడవాలని, అలాగే తహశీల్దార్ కార్యాలయం ద్వారా మాంగ్ కులానికి వెంటనే కుల ధ్రువీకరణ పత్రం జారీచేయాలని, వెనుకబడిన మాంగ్ సమాజ్ అభివృద్ధికి ప్రత్యేక మాంగ్ సమాజ్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, పిల్లలు చదువుకోవడానికి గురుకులాల్లో ప్రత్యేక సీట్లు కేటాయించాలనీ, ఏజెన్సీలో నివసించే మాంగ్ ప్రజలకు పాత పహాణి పత్రాల ఆధారంగా రైతులకు లభించే అన్ని సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్, గ్రామస్తులు సూర్యకాంత్, ప్రభాస్, బాలాజీ, కృష్ణ, గజానంద్, సంజీవ్, రమేష్, రవి, నాందేవ్, విష్ణు, సదాశివ, శంకర్, మల్లారి, కృష్ణ, రాజు, బందు, రవీందర్, తుకారాం, బ్రహ్మానంద్ పాల్గొన్నారు.

# ఎస్పీఎం ఆధ్వర్యంలో సోలార్ లైట్ల ఏర్పాటు

**కాగజ్‌నగర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని సాయిచరణ్ మోక్ష ధాంలో ఆరు సోలార్ లైట్లను అమర్చేందుకు ఎస్పీ ఎం యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. మోక్షధాంను ఎస్పీఎం సివిల్, ఎలెక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించి సోలార్ లైట్ల ఏర్పాటుకు పాయింట్ లను గుర్తించారు. మొత్తం ఆరు సోలార్ లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల మోక్షధాంకు నీటి సరఫరాను కూడా ఎస్పీఎం యాజమాన్యం ఏర్పాటు చేయడంతో మోక్షధాంకు వచ్చే వారికి నీటి సమస్య తీరింది. కాగా సోలార్ లైట్ల ఏర్పా టుతో రాత్రి వేళలో మోక్షధాంకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగవని మోక్షధాం



సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్పీఎం యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోక్షధాం సభ్యులు ఎస్ వేంకటేశ్ గౌడ్, బంకట్ అసా వా, రవి, దాసరి లక్ష్మన్, దయానంద్, ఎస్పీఎం అధికారులు తుమ్మ రమేష్, ఇమాన్యువల్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



**జన్నారం, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాంశాల, జన్నారం స్కూల్ కాంప్లెక్స్ టీచర్స్ మీటింగ్ పిఓ, ఐటీడీఏ, ఉట్నూర్ ఆదేశాల మేరకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు నూతనంగా నియమింపబడిన ఎస్‌సిఎంఓ లక్ష్మయ్య, మంచిర్యాల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శివరాజం మాట్లాడుతూ టి డబ్ల్యూ పిఎస్ ఉపాధ్యాయులందరూ పాఠశాల ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేయాలని, సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఏసీఎంవో మాట్లాడుతూ విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, వారికి సరైన విద్యను అందించాలని, టి డబ్ల్యూ పిఎస్ ఉపాధ్యాయుల అటెండెన్స్ రోజులో మూడుసార్లు జిపిఎస్ ఫొటోస్ ద్వారా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందజేయాలన్నారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ఎస్సీఆర్పి రఘునాథం, సిఆర్‌పి బుచ్చన్న, జన్నారం దండపెల్లి మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

## నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీల అభివృద్ధికి నిరంతరం స్పష్టమైన ప్రణాళికతో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కాల్యాలయంలో పారిశుద్ధ్యం, పన్నుల వసూలు, మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్లు, పట్టణ సుందరీకరణ, తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాణిజ్య, వ్యాపార, ప్రకటనల, తదితర పన్నులు అన్నింటిని సకాలంలో వసూలు చేయాలన్నారు. వార్డుల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నీటి సరఫరాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పట్టణంలో కీలకమైన కూడళ్ళలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు అధికారులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన ఉద్యమం చేసేది సీపీఐ(ఎం) మాత్రమే

**జన్నారం, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**
ప్రజల పక్షాన పోరాటాలు చేసేది సీపీఐ(ఎం) అని ఆ పార్టీ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యుడు రవికుమార్ అన్నారు. శుక్రవారం జన్నారంలోని జ్యోతి గార్డెన్స్లో నిర్వహించిన సీపీఐ ఎం మంచిర్యాల జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల, గిరిజనుల ఉనికిని ప్రశ్నార్థకం చేసే విధంగా జీవోలను జారీ చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. జన్నారం బండల పేద ప్రజల ఉపాధిని దెబ్బతీసే విధంగా



అటవీ ఆంక్షలు పెట్టి ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రం నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రం వెళ్లే జాతీయ రహదారి పైనే జన్నారం పట్టణం ఉన్నది పట్టణానికి రావాలంటే భారీ వాహనాల రాకపోకలను అటవీ శాఖ అధికారులు నిలిపివేయడంతో, కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పుదాలనే ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. భారీ వాహనాలపై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామ న్నారు. సీపీఐ(ఎం) ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా గైడ్ పైళ్ల ఆశయ, జిల్లా కార్యదర్శి సంకె రవి పాల్గొన్నారు.



# పురుషులతో సమానంగా మహిళా పోలీసులు విధులు నిర్వర్తించాలి

## ఆర్‌బీవీఆర్‌ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్

**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

మహిళలకు ప్రత్యేక విధులంటూ ఏమీ లేవని పురుషులతో సమానంగా విధులు నిర్వర్తించాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆర్బీవీఆర్‌ఆర్ డైరెక్టర్ అభిలాష బిస్తా అన్నారు. గురువారం రాత్రి మంచిర్యాల జిల్లాకు చేరుకున్న అధికారినికి శ్రీరాంపూర్ సి.సి.సి గెస్ట్ హౌస్‌లో మంచిర్యాల డిసిపి భాస్కర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ర్యాలీ ఘట్బూర్ మహంకాళి అమ్మవారిని దర్శించుకు న్నారు. డీసీపీ, ఏసీపీ, ఎస్ ఎచ్ ఓ, మహిళా పోలీసు సి బ్బందితో డ్యూటీ లు, పోస్టింగ్లు, సెలవులు, పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి, పని చేయు ప్రదేశం లో సమ స్యలు, కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శిక్షణ సమయంలో మెన్‌తో సమానంగా శిక్షణ ఉంటుందన్నారు. అక్కడ అందరు సమానంగా ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్‌లో విధులతో పాటు బయట డ్యూటీలు కమ్యూనిటీ



పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎప్పుడు తప్పకుండ నీట్ టర్న్ అవుట్ మెయింటైన్ చేయాలి. పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలి, మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, మంచిర్యాల జోన్ సీఐ, ఇన్స్పెక్టర్, ఎస్ ఐ లు, మహిళ సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత నోటిఫికేషన్ లకు రోస్టర్ అమలుతో మాలలకు అన్యాయం



## సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ అధికారులకు వినతి..

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ఎస్సీ వర్గీకరణ రోస్టర్ అమలులో మాల కులస్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ అన్నారు. రోస్టర్ అమలును నిరసిస్తూ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఏవో వర్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... రోస్టర్ అమలుతో ధానంగా వర్గీకరణలో గ్రూప్ 3 వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. పాత నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేయకూడదు అని, మాల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగరి అశోక్, పాశం రాఘవేంద్ర, స్వామి, మేకల మల్లన్న, గంగన్న, ఉషాన్న, లక్ష్మన్, ప్రభాకర్, రవి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్ సక్సెస్

## జిల్లాలో 93 మంది బాల కార్మికులకు విముక్తి

## జిల్లావ్యాప్తంగా 28 కేసుల నమోదు

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నెలరోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 93 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు వసతి గృహాలకు చేర్చి బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ నందు జిల్లావ్యాప్తంగా 93 మంది పిల్లలను రక్షించినట్టు అందులో 70 మంది పిల్లలను తల్లిదండ్రులకు 23 మంది పిల్లలను వసతి గృహాలకు తరలించి సొంత వారికి అప్పగించినట్లు తెలిపారు. 93 మంది పిల్లలలో 86 మంది బాలురు ఏడుగురు బాలికలు ఉన్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 28 కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల వారు ఇందులో 26 మంది ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జిల్లా వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ, విద్యాశాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వైద్య శాఖ, మరియు ఎన్జీవోల సహకారంతో జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసి బాల కార్మికులను గుర్తించి తగు చర్యలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా రెస్క్యూ చేసిన వారిలో హొటల్లలో, భవన నిర్మాణాలలో, ఇటుక బటీలలో పనులలో ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అందజేసి అవగాహన కల్పించడం జరిగిందని బాలలను బడులకు పంపాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి విడతలవారీగా వారి సొంత స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల రోజులపాటు కొనసాగిన ఈ ఆపరేషన్ ముస్కాన్ తో ఆగకుండా సంవత్సరం పాటుగా బాల కార్మికులు కనబడినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**జైనూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**



వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో ఆరోగ్యవంతంగా ఉండవచ్చని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జైనూర్ మండల కేంద్రంలో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లను అదనపు కలెక్టర్ దీపక్ తివారి,డి ఆర్ డి ఓ దత్తారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్ర త ప్రతి ఇంటి నుండి మొదలవ్వాలని అప్పుడే గ్రామము పట్టణము పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన మరుగుదొడ్లను వినియోగించాలని ప్రజలకు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్ర, మల విసర్జన చేయడంతో అనారోగ్య సమస్యలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, నాయకులు అన్ను పటేల్, భీమ్రావు, యాద వ రావు, లాల, సతీష్, అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కాగజ్‌నగర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ శుక్రవారం ఈస్ గాం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో స్టేషన్ రికార్డులు, కేసుల ప్రోగ్రెస్, సీసీ కెమెరా పర్యవేక్షణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెంచేలా పని చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అంతేకాక, స్టేషన్ పరిధిలో నేరాల నివారణకు గ్రామ స్థాయిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా, ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకు



అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెంచేలా పని చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పని చేయాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ తో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం ఉన్నారు.



# గ్రోమోర్ కేంద్రం తనిఖీ

**ముథోల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో గల మన గ్రోమోర్ ఎరువులు,పురుగు మందుల, దుకాణంను తహసిల్దార్ శ్రీలత, వ్యవసాయ అధికారి రచన శుక్రవారం తనీఖీ చేశారు. పురుగుమందులు,ఎరువులను పరిశీలించారు. పలు వివరాలను మన గ్రోమోర్ మేనేజర్ యోగేష్‌ని అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, మందులు కొనుగోలు చేసిన రైతులకు రసీదును తప్పనిసారిగా అదించాలని సూచించారు. మన గ్రోమోర్ ఫీల్డ్ అసిస్టెంట్ బూషీ రాకేష్ పాల్గొన్నారు.

# పాము కాటుతో రైతు మృతి

**కౌటాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

పాము కాటుతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని మొగడ్ ధగడ్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉర్వత్ నాందేవ్ (45) ఉరువత్ నిర్మల భార్య భర్తలు కలిసి గ్రామ శివారులోని పొలం పనులు చేస్తుండగా ఉరువత్ నాందేవ్ కి గుర్తుతెలియని పాము కాటు వేయడంతో అది గమనించిన భార్య హుటాహుటిన సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి నాందేవ్ మృతి చెందాడు. కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యా ప్తు చేపట్టినట్లు ఎస్సై విజయ్ తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి



**మందమర్రి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ కోరారు. పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, అలాగే ప్రభావిత ప్రాంతాలలో, మున్సిపల్ వార్డులలో వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వైద్యాధి కారులు మున్సిపల్ అధికారు లతో సమన్వయంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టా లన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, వంటగది, వంట మనుషులను, వంట సామాగ్రి, వంట గదులను, పర్యవేక్షించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. గర్భవతుల ఈటీడీలు నమోదు చేసి వారి వివరాలను సమీక్షించాలని, అసంక్రమణ వ్యాధులు నిర్ధారణ కోసం 30 సంవత్సరములు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, డాక్టర్ జాన్వి సురేఖ, మోహన్, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు పట్ల
# జాగ్రత్తలు తీసుకోవాలి
### డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సుధాకర్ నాయక్

**జన్నారం, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డిఎంఐ హెచ్ ఓ, జిల్లా టీబి ఆఫీసర్ సుధాకర్ నాయక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు ఆస్పత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారికి పలు సూచనలు సలహాలు అందించారు. టీ బి, మలేరియా, డెంగీ, లేపరసీ, వైరల్ హెపటైటిస్, ప్రసూతి కేసుల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి హెల్త్ స్టాప్ పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



**జన్నారం, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ కార్యదర్శి శ్రీనివాసు నాయక్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల్లో నీటి గుంతలు ఏర్పడి దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**ఆసిఫాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

హనుమకొండలో జిల్లాలో ఈనెల 3,4 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులు 12 మంది ఎంపికయ్యారని గిరిజన క్రీడల అధికారి బండమీనారెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జంగు తెలిపారు, ఎంపిక అయిన విద్యార్థులు మాడవి చిన్ను బాయ్, ఆలం శైలజ, ఆడే నందిని, సురేంద్ల శరణ్య, రాథోడ్ మైని, బిమేశ్వరి, మెడే శాంతి, మెశ్రమ్ రాజేశ్వరి, మరపు ప్రవళిక, ఆత్రం లావణ్య, మరప కమల, నైతం జయశ్రీ ఎంపికయిన విద్యార్థులను ఉద్దేశించి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం మొదటి కాంపిటీషన్ కు వెళుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏ సి ఎంఓ ఉద్దవ్, డి ఎస్ ఓ మీనా రెడ్డి, జి సి డి ఓ శకుంతల, ఏటిడిఓ చిరంజీవి, హెచ్ డబ్ల్యు ఓ సాయి బాబా, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, పాఠశాల అధ్యాపక బృందం అభినదించారు.



## ఆరె కులస్తులను ఓబీసీలో చేర్చాలని
# కేంద్ర మంత్రికి వినతి



**కాగజ్‌నగర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని ఆరె కులస్తులను ఓబీసీ జాబితా లో చేర్చాలని గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అధికారిక నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశా రు. రాష్ట్రంలోని ఆరె కులస్తులను కేంద్ర ఓబీ సీ జాబితాలో చేర్చాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన ఆరె కులస్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సానుకూలంగా స్పం దించిన కేంద్ర మంత్రి సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో ఈ విషయమై చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఆరె సంఘం ప్రతినిధులు గణపతి, డోకె దామోదర్, ఎలకరి దామోదర్, ఎల్ములే మల్లయ్య, సత్పుతే తుకారాం, లోనరే రవీందర్, దుబ్బుల వెంక న్న, భరత్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా
# ఉంచుకోవాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ అన్నారు. వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జనక్కాపూర్ వై.ఎస్.ఆర్ నగర్, ఆర్ఆర్ కాలనీతో పాటు పల్వార్డులలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, వందరోజుల ప్రణాళికల భాగంగా మున్సిపల్ పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మున్సిపల్, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ కూలర్లలో ఉన్న నీటిని తొలగించడం, దోమల నివారణ మందులను స్ప్రే చేయించడం, నీరు ఆగి ఉన్న ప్రదేశాలలో ఆయిల్స్ బాల్స్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆడా వైద్య అధికారి వినోద్ కుమార్ టీఎం.సీ అరుణ పాల్గొన్నారు.త





# బాలికల వసతి గృహం తనిఖీ

**బెల్లంపల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ టి. రమేష్ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భాగంగా హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సమీక్షించి, ప్రస్తుత సదుపాయాలను పరిశీలించారు. కమిషనర్ టి. రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం ఏర్పాటుకు అవసరమైన సూచనలు చేశారు. కమిషనర్ రమేష్ హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆత్మీయతను పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ బి. సాయి కిరణ్, టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్, ఇంచార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. సునీల్ పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

పరీక్షలో ఫెయిల్ అయ్యానన్న బాధతో మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు 1 టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. పట్టణంలోని శాంతి నగర్ కాలనీకి చెందిన రిత్విక్ (17) ఆదిలాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్నాడు. మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలు ఇటీవల విడుదల కాగా అందులో ఐదు సబ్జెక్టులు ఫెయిల్ అయ్యాడు. దీంతో మనస్తాపానికి గురై ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తండ్రి భూమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



# ఏరియా వ్యాప్తంగా ఏఐటీయూసీ ధర్నా

**బెల్లంపల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**




సింగరేణి కార్మికుల న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని 2024- 25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి కార్మికులకు లాబాల వాటాని చెల్లించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్మెంట్లపై ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్‌లు మాట్లాడారు. కార్మికులకు లాభాల వాటా 35శాతం చెల్లించాలని, సొంతింటి పథకం అమలు చేయాలని, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలని, నాణ్యమైన బూట్లను, రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఆర్ఎంఎస్ పథకం ద్వారా రిటైర్డ్ కార్మికులకు అందించే వైద్య సేవల్లో ఛార్జీల వసూలు నిలిపివేయాలని, రిటైర్ కార్మికులకు బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని కోరారు. ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. పెర్క్స్ పై ఆదాయం పన్నును సింగరేణి యాజమాన్యం భరించాలన్నారు. క్యాంటీన్‌లలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంపత్, కుమారస్వామి, రాజేశం, శ్రీనివాస్, సృజన గీతిక, సంజీవ్, సోమశెట్టి రాజేశం, ఎగేటి రాజేశ్వరరావు రమణ వెంకటేశ్వర్లు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

■ లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ ■ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వస్తాయి ■ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ■ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా










నార్నూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేస్మాని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం రాజుల్ గూడ ఫంక్షన్ భవనంలో రేషన్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. నీతి అయోగ్‌లో నార్నూర్ మండలం అభివృద్ధి శాఖ ముందుకెళ్లిందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి గాదిగూడ మండలంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు నార్నూర్ మండలంలోని ఖైరదట్వా గ్రామంలో మోహలడ్డు యంత్రాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించి సౌకర్యాలు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. నార్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. భీంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీవీ రామన్ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లకు ఆట పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సోలోని చాబ్రా, సీఈవో జితేందర్ రెడ్డి, డీఆర్‌డీవో పీడీ రాథోడ్ రవీందర్, గ్రంథాలయ జిల్లా చైర్మన్ మల్లెపు నర్సయ్య, వ్యవసాయ జిల్లా అధికారి శ్రీధర్ స్వామి, ఎంపీడీవో రాథోడ్ గంగా సింగ్,ఐసీడీఎస్ పీడీ మిల్కా, తదితరులు పాల్గొన్నారు.



## మహా నిరాహార దీక్షను జయప్రదం చేయండి

నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) బీసీల రిజర్వేషన్ కొరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల మహా నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రెంట్ రాష్ట్ర అధ్యక్షుడు మారన్న అన్నారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఈనెల 4 నుంచి 7 వరకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద కవిత 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. కొన్ని పార్టీలు బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని మండపడ్డారు. కావున బీసీల కోసం పోరాడుతున్న కవితకు మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈ దీక్షకు నిర్మల్ నుంచి పెద్ద ఎత్తున బీసీలు తరలిరావాలని కోరారు. అనంతరం మహా నిరాహార దీక్ష గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు లక్ష్మణ చారి, ఓడ్డెర సంఘం అధ్యక్షుడు భూపతి, నాయి బ్రాహ్మణ నాయకులు గంగాధర్, తెలంగాణ జాగృతి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మందమర్రి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం లోని అన్ని ఎంపీటీసీ, గ్రామపంచాయతీ, జెడ్పిటిసి స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసి మండలంలో కాషాయ జెండాను ఎగుర వేయాలని బిజెపి మండల అధ్యక్షులు గిర్నాటి జనార్దన్ కోరారు. మండలం లోని బొక్కలగుట్ట గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమి స్తూనే పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు విజయం సాధించి కాషాయం జెండాను ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాయకులు పోలింగ్ బూత్ ల వారిగా పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. బూత్ అధ్యక్షులు బండోజు సాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు డివి దీక్షితులు, దేవరనేని సంజీవరావు, బంగారి వేణు, మండల ప్రధాన కార్యదర్శులు వంజరి వెంకటేష్, అజ్మీర రాజేష్, ఉపాధ్యక్షులు ఉప్పుల రాజు, పల్లె ఓదన్న, పోరెడ్డి మొండి, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త అన్నా బావు సాఠే



నార్నూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) లోక్ సాహిర్, సాహిత్యవేత గొప్ప సంఘ సంస్కర్త అన్నాభావ్ సాఠే అని మాతంగ్ ఋషి కమిటీ అధ్యక్షుడు సూర్య వంశీ పండరి అన్నారు. శుక్రవారం నార్నూర్ మండల తడిహత్నూర్‌లో జయంతిని ఘనంగా నిర్వహించారు. అన్న బావు సాఠే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనుల ఉన్నతికి కృషి చేసిన అన్న బావు సాఠే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నా బావు సాఠే కమిటీ అధ్యక్షుడు సశాంక్, కవవలే రాజు, వామన్, అరవింద్, శివాజీ, విద్యా రాణి, గ్రామ పెద్దలు యువకులు, బహుజనులు ఉన్నారు.




## ఆరోగ్య మిత్ర రజతోత్సవాలను జయప్రదం చేయండి

నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) ఆరోగ్య మిత్ర ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో రజతోత్సవ సంబరాలు వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎన్ఆర్ఐ మిత్రమండలి రాష్ట్ర కన్వీనర్ స్వదేశీ పరికిపండ్ల జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆరోగ్య మిత్ర కరపత్రాలు విడుదల చేసి ఆరోగ్య మిత్ర ద్వారా 25 సంవత్సరంగా ప్రజల ఆరోగ్య అభివృద్ధికి 25 రకాల సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు సహజ సైదులు శేఖర్ పాల్గొన్నారు.

## తల్లిపాలపై అవగాహన ర్యాలీ



నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) నిర్మల్ రూరల్ మండలంలోని అనంత పేట్ గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ నాగలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లులకు గర్భిణులకు తల్లిపాల యొక్క ప్రాధాన్యతను వివరించి అవగాహన కల్పించారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ(బి)గ్రామంలో జన సురక్ష

బేల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) ఆదిలాబాద్ జిల్లా బేల సిఐఎఫ్ఎల్ ఆధ్వర్యంలో సాత్నాల మండలంలోని పార్టీ బి గ్రామంలో జన్ సురక్ష క్యాంప్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్బిఐ ఎల్డిఓ రాములు, ఎల్డిఎం ఉత్పల్ కుమార్ దామ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సామాజిక భద్రత పథకాలు కుటుంబాలకు భరోసాగా ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి



తాండూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం) ఆర్టీసీ బస్సుల్లో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 87 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు దాని గురించి మాట్లాడడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ఆటో డ్రైవర్ల కోసం చర్చించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటో కార్మికుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, మద్యం సేవించి ఆటోలు నడపరాదని సూచించారు. యూనియన్ మండల కోశాధికారి ఒరగంటి శుభాకర్, జనరల్ సెక్రెటరీ కొత్త శంకర్, ఉపాధ్యక్షుడు చాంద్ ఖాన్, సలహాదారులు విద్యాసాగర్, గౌరవ సలహాదారులు రాజనందే, కార్య నిర్వాహక సభ్యులు రేగుల రవి, వివిధ అడ్డాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.









# అరుదైన పక్షులు..
# సుందర దృశ్యాలు..!









**కాలం ఎదైనా సరే ఆయన కెమెరా క్లిక్ మంటుంది.. అక్కడ కనిపిస్తున్న దృశ్యాలు వీక్షకులను కనవిందు చేస్తున్నాయి.. ముఖ్యంగా ఎటు చూసి అరుదైన పక్షులతో అభయారణ్యం కనువిందులు చేస్తోంది. దట్టమైన అడవులు.. ఆ అడవుల్లో స్వేచ్ఛగా విహారించే లేళ్ళు, దుప్పులు, ఇతర వన్యప్రాణులు, కిలకిలరావాలు చేస్తూ రకరకాల పక్షులు ఆకాశంలో ఎగురుతూ, కుంటలు, చెరువులు, చెట్ల కొమ్మలపై వాలుతూ రకరకాల పక్షులు కనివిందుచేస్తూ.. వచ్చిపోయే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. తాజాగా అడవుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్ జిల్లాలో నైజీరియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేసియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ తదితర దేశాలకు చెందిన వివిధ రకరకాల వలస పక్షులు చేరి ఇక్కడి అడవులకు కొత్త అందాలను అద్దుతున్నాయి. వన్య ప్రాణులకు ఆవాసమైన నిర్మల్ జిల్లా కడెం అడవులు ప్రస్తుతం పక్షులకు విడిదిగా మారింది. చాలా దూర ప్రాంతాల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన పలు రకాల పక్షులు శీతాకాలం విడిది కోసం ఇక్కడికి వస్తున్నాయి. ప్రకృతి ప్రేమికులను ఈ పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ దృశ్యాలను ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తన కెమెరాలో బంధించాడు.**




- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా



**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ఆధునిక జీవనశైలి.. యువతకు పెనుముప్పుగా మారుతోంది. కొంత మంది యువకులు పుట్టుకతో వృద్ధులన్న శ్రీశ్రీ మాట.. ఇప్పుడు అందరికీ వర్తిస్తోంది. ఒత్తిడి, జీవన శైలి, కాలుష్యం..ఇలా కారణాలు ఏమైనా.. చిన్న వయసులోనే శరీరానికి ముసలితనం వచ్చేస్తోంది. పైకి మిలమిలా మెరిసిపోతున్నా.. లోపల అవయవాలన్నీ గుల్లబారిపోతు న్నాయి. రోజుకో గుండెపోటు.. అది కూడా యువతకే ఎక్కువ. ఇటీవల కాలంలో నిత్యం ఇలాంటి ఘట నలే.. ముఖ్యంగా కరోనా తర్వాత యువ గుండెకూ గాయాల పాటు తగులున్నది. 40 ఏళ్ల లోపు వారు సైతం గుండె పోటు బారిన పడటం సర్వత్రా ఆందో ళన కలిగిస్తోంది. ఎవరైనా ఆత్మీయులు గుండెపోటుతో మరణించినా.. సెల బ్రెటీలు అలాంటి మరణాలకు గురైనా చాలా మంది తమలో తాము మదన పడుతున్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు నిం డిన వారిలో ఎన్నో సందేహాలు..! అప్పటికీ వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్న వారు మరో సారి వైద్యుని వద్దకు వెళుతున్నారు. ఆపేసిన వాకింగ్‌ను తిరిగి మొదలు పెడుతున్నారు. ఆందోళనకు గురైన రోజున.. రేపటి నుంచి ఆహార నియమాలు పాటించడంతో పాటు, శారీరక శ్రమకు తగిన సమయం కేటాయించాలి. దురలవాట్లు మానుకోవాలి.. అంటూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కానీ మూడు రోజుల తరువాత మామూలే..! హడావిడిగా వాకింగ్ షూ లు కొంటున్నారు. ఓ వారం పాటు వాకింగ్‌కు వెళుతున్నారు. తర్వాత వాటిని వదిలేస్తున్నారు. మళ్లీ ఏదో ఒక వార్త విన్నప్పుడు ఆందోళనలు పడడం సర్వసాధారణంగా మారి పోయాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్‌లో వచ్చిన అనూహ్య మార్పులు జిల్లాలో అనేక మంది ఉన్నత తరగతికి చెందిన వారి జీవితాలు తల్లకిందులు చేశాయి. దీంతో ప్రైవేటు ఆసుప త్రుల్లో గుండెపోటుతో చేరే వారి సంఖ్య గణనీ యంగా పెరిగింది. ఇది ఏ స్థాయిలో ఉం దంటే ఛాతిలో నొప్పిగా ఉందని ఏ ప్రైవేటు డాక్టర్ వద్దకు వెళ్లినా అడు తున్న మొట్ట మొదటి మాట రియల్ ఎస్టేట్‌లో ఎంత పెట్టుబడులు పెట్టావేంటీ..? అని అడుగుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకో వచ్చు. మారుతున్న శారీరక సమస్యలు అందరినీ వ్యాయామానికి దూరం చేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు గతంలో ఇంట్లో వంటి చేసి..దుస్తులను ఉతికి..పల్లెల్లో అయితే పొలం పనులు కూడా చేసినా అలసిపోయే వారు కాదు. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో చాలా పనులు ఎలక్ట్రానిక్ మిషిన్లే చేస్తున్నాయి. ముఖ్యంగా జీవితాల్లో వస్తున్న సమ స్యలు ప్రతి ఒక్కరిలోను ఆందోళనలను పెంచుతు న్నాయి. ఈ ఆందోళనల కార ణంగానే కడుపులో యాసిడ్‌లు ఉత్పత్తి జరిగి గ్యాస్ కారణంగా ఛాతీ పట్టే యడం సర్వసాధారణంగా మారుతు న్నాయి. గ్యాస్ వచ్చిన ప్రతిసారీ ఛాతి నొప్పని చెబుతున్న వారి సంఖ్య గణనీ యంగా ఉంది. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు నెలల వ్యవధిలోనే దాదాపు 15మంది గుండె పోటుతో మృత్యువాత పడ్డారు. వీరిలో యుక్త వయస్సు గల వారితో పాటు ప్రముఖ వైద్యులు కూడా ఉండడం విస్మయానికి గురిచేస్తోంది.. ఏదైమైనా ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ గుర్తుంచుకోవాలి. ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదనే విషయాన్ని కచ్చితంగా నమ్మాలి. ఎన్ని డబ్బులు సం పాదించినా.. ఎంత ఉన్నత హెూదాలో ఉన్నా.. గుండె పోటు వస్తే ఎవరూ చేసేదేమీ లేదనే విషయం గ్రహించాలి.

# పశువుల కొట్టంగా.. పంచాయతీ భవనం

### నిధులు మంజూరు కాక అసంపూర్తిగా బాబేఝరి పంచాయతీ భవన నిర్మాణ పనులు





**నార్నూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని బాబేఝరి పంచాయతీ కొత్త భవనం పశువుల కొట్టంగా మారింది. పంచాయతీలకు భవనాలు లేకపోవడంతో పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది అవస్థలు పడుతుండడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం భవనం లేని పంచాయతీలకు కొత్త భవనాలను మంజూరు చేసింది. నిధులు కూడా కేటాయించింది. నిర్మాణ పనులు చేపట్టి మధ్యలోనే భవనాలను వదిలేయడంతో వినియోగంలోకి లేక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. బాబేఝరి పంచాయతీకి కొత్త భవనానికి రూ20 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో కొత్త భవనం నిర్మించారు. నిధులు మంజూరు కావడం లేదంటూ పనులు మధ్యలోనే వదిలేయడంతో అసంపూర్తిగా దర్శనమిస్తున్నది. దీంతో పంచాయతీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. నిరుపయోగంగా ఉన్న భవనంలో కొందరు చొప్ప పెట్టి, పశువులను కట్టేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చర్యలు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలో వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, ఆహారం నాణ్యత, పరిసరాలు, ఆరోగ్య కేంద్రంలో వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా



కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలకు పాటించవలసిన జాగ్రత్తలు, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలపై అవగాహన కల్పించాలని, పోషకాహార లోపం, రక్త హీనత ఉన్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఆరోగ్య స్థితి సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రులలో ప్రసవం చేసుకోవాలని గర్భిణులకు వివరించడంతో పాటు సాధారణ ప్రసవం



జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**చింతలమానేపల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులైన పేద వారికి రేషన్ కార్డులు అందించి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో రేషన్ కార్డుల జారీ ఒకటి అని అన్నారు. సుదీర్ఘకాలం తరువాత రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున అనేక సంక్షేమ పథకాలు వర్తింప జేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే రాయితీ గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తూ మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందిస్తామన్నారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసు కున్నట్లయితే రెవెన్యూ సిబ్బంది ద్వారా సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి, తహసీల్దార్ దౌలత్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, సహాయ పౌర సరఫరాల అధికారి సాధిక్ పాల్గొన్నారు.

## చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి

**నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ఏ ఉద్యోగైన ప్రజలకు సేవలు చేస్తే అవి స్థిరస్థాయిగా ఉండిపోతాయని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో పోలీస్ శాఖలో ఎస్ఐగా పనిచేసిన భాస్కర్ రావు కానిస్టేబుల్ గా లో పనిచేసిన గోపాలకృష్ణ పదవి విరమణ చేయడంతో సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. పదవి విరమణ పొందినప్పటికీ వారు చేసిన సేవలు మార్గదర్శకంగా ఉంటాయని కొనియాడారు.



## ఖానాపూర్‌లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**ఖానాపూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఖానాపూర్ మున్సిపాలిటీలోని సుభాష్ నగర్ ప్రాంతంలో తెల్లవారుజామున ఈ ప్రోగ్రాం నిర్వహించారు. కాగా కార్యక్రమంలో 45 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక కార్, సరైన పత్రాలు లేకపోగా వాటిని స్వాధీనం చేసుకున్నామని సీఐ అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కాలనీలో విధిగా సీసీటీవీ ఏర్పాట్లు చేసుకోవాలని, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధ నలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాయిడ్ సర్కిల్లోని ఎస్ఐలు ఉన్నారు.

# దేశానికి ఆదర్శంగా సంక్షేమ పథకాలు

**కౌటాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. కౌటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రజా ప్రభుత్వం దేశానికి ఆదర్శకంగా నిలిచిందన్నారు. గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు. పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని



రుణాలు అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, తహసీల్దార్ ప్రమోద్, ఏడీఏ మనోహర్ పాల్గొన్నారు.

## పశువుల సంచారాన్ని నివారించండి

**బెల్లంపల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలో వీధి కుక్కలు, పశువుల సంచారం తీవ్రంగా ఉందని, దీంతో పలు బస్తీలలో ప్రజలు గాయాలపాలవుతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా నాయకులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రమేష్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పశువులు రోడ్లపై తిష్ట వేసి రాత్రులు వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# మహిళా రిజర్వేషన్ల దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**మందమర్రి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

మహిళా రిజర్వేషన్ల కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప మహిళా దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా మహిళా కమిటీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు గ్రామీణ మహిళలు తమ హక్కుల కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు మాట్లాడుతూ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల హక్కుల కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు



అసంపల్లి శ్రీనివాస్, కొల్లూరి రవి కుమార్, జిల్లా నాయకులు మామిడిపల్లి అంజయ్య, జాడి నరేష్, మద్దెల నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, కోటపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి రాజేందర్ లు పాల్గొన్నారు.

**జిల్లా మహిళా నూతన కార్యవర్గం ఎన్నిక**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళ కమిటీ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా సుంకరి లక్ష్మీ, అధ్యక్షురాలుగా బండ శంకరి ఉపాధ్యక్షురాలుగా ఇడుగురాల పద్మజ, ఉప్పులేటి గోపిక, భాస్కరీ సునీత, సుహాసిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొట్టె స్వర్ణ, సంయుక్త కార్యదర్శులుగా దరిపల్లి స్వరూప, దుర్గం భాగ్యలక్ష్మి, ఆవునూరి కవిత, సమీండ్ల లక్ష్మి, ప్రచార కార్యదర్శులుగా పులిపాక భాగ్యలక్ష్మి, గాజుల స్వర్ణ లత, సల్లూరి భవాని, మాధురి, కోశాధికారిగా రేండ్ల రుక్మిణి, కార్యవర్గ సభ్యురాళ్లుగా కట్ల భాగ్యలక్ష్మి, సురమళ్ళ జ్ఞానలీల, దాసరి శోభారాణి లు ఎన్నికయ్యారు.

## మౌలిక వసతులకు కృషి

**బోథ్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం బాలికల పాఠశాలను సందర్శించారు. బీఆర్ఎస్ మం డల ప్రధాన కార్యదర్శి ఎలుకరాజు తన సొంత నిధులతో డొనేట్ చేసిన షూస్ లను పాఠశాలలోని 93 మంది పేద విద్యార్థులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ పాఠశా లలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టకుండా చదువుపై దృష్టి పెట్టాలని సమస్యల పరిష్కారానికి నేనున్నానని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, సునాల మాజీ సర్పంచ్ సదానందం, నాయకులు ప్రవీణ్ రఫీ తదితరులు ఉన్నారు.



## తెలుగింటి ఆడపడుచుగా ప్రియా మోహనన్..

తెలుగింటి ఆడపడుచుగా పచ్చ రంగు చీరలో వింటేజ్ లుక్‌లో ప్రియాంక మోహనన్ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్రీన్ శారీ లుక్‌లో చూడటానికి చాలా ముద్దుగా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. గ్రీన్ శారీలో తెలుగింటి ఆడపడుచు లుక్‌లో ప్రియాంక మోహనన్. చూడటానికి రెండు కళ్లు సరిపోనంత అందంతో ప్రియాంక. వింటేజ్ లుక్‌లో సూపర్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు. నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలు.






## మస్త్ వైబ్ ఉంది బ్రో..

కోలీవుడ్ నటుడు శివకార్తికేయన్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో ఒకటి ఏఆర్. మురుగదాస్ దర్శకత్వం తెరకెక్కుతున్న 'మదరాశి'. 'అమరన్ ' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి రాబోతున్న ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా మూవీ నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. మూవీ ఫస్ట్ సింగిల్ విడుదల చేశారు. ''సెలవిక కన్నమ్మా''.. అంటూ హీరో లవ్ ఫెల్యూర్ నేపథ్యం సాగిన ఈ పాట యూత్ ని బాగా ఆకట్టుకుంటుంది. ఫుల్ జోష్ ఉన్న బీట్స్, అదిరిపోయే మ్యూజిక్ తో మస్త్ వైబ్ ఇస్తుంది పాట. ఇందులో శివకార్తికేయన్ మాస్ స్టెప్పులు కూడా ఆకట్టుకుంటున్నాయి. అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్ అందించిన ఈ పాటను.. సింగర్ ధనుంజయ్ సీపాన ఆలపించారు. మీరు కూడా ఈ పాటను చూసి ఎంజాయ్ చేయండి. హై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్ లో బాంబు పేలుళ్లు, యాక్షన్ సన్నివేశాలు ఉత్కంఠ భరితంగా కనిపించాయి. డైరెక్టర్ మురుగదాస్ గత సినిమాలు గజినీ, తుపాకీ సినిమాల తరహాలో ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ కథగా ఈ సినిమా ఉండబోతుందని టాక్. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాను తమిళ్ తో పాటు కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో విడుదల చేయనున్నారు. ఇందులో రుక్మిణీ వసంత్ ఫీమేల్ లీడ్ గా నటిస్తుండగా.. ప్రేమ్ కుమార్, విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే జులై 12న తమిళనాడులోని 'తూత్తుకుడి' ప్రాంతంలో మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ మొదలైంది. త్వరలోనే ఈ షెడ్యూల్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టనుంది.



## బ్లాక్ డ్రెస్ లో మాజీ ఎంపీ హాట్ గ్లామర్ షో..

మాజీ ఎంపీ, బెంగాలీ నటి నుస్రత్ జహాన్ తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫ్యాషన్ లుక్స్ లో దర్శనమిస్తూ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. తాజాగా బోల్డ్ బ్లాక్ డ్రెస్ లో తన ఆకర్షణీయమైన అందాన్ని ప్రదర్శించింది. స్లీవ్ లెస్ హ్యాండ్స్, బోల్డ్ నెక్ లైన్, బాడీ ఫిట్ డ్రెస్ లో ఫొటోలకు ఫోజులిచ్చింది. నుస్రత్ గ్లామర్ షో నెటిజన్లను ఫిదా చేస్తోంది. నుస్రత్ నటన, సామజిక కార్యక్రమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది. ఈమెకు ఇన్ స్టాగ్రామ్ లో 3 మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టిన నుస్రత్.. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2011లో 'శోత్రు' అనే సినిమాతో ఆరెంగేట్రం చేసింది. ఆ తర్వాత పూజ, ఖోకా420, ఖిలాడీ, లవ్ ఎక్స్ ప్రెస్, వన్, యాక్షన్ పలు సినిమాల్లో మెరిసింది. నటిగా మాత్రమే కాదు రాజకీయాల్లోనూ తన లక్కును పరీక్షించుకుంది నుస్రత్. 2019 నుంచి 2024 వరకు నుస్రత్ జహాన్ తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థిగా 'బసిర్హాట్' నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యురాలిగా లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించింది. నుస్రత్ పలు సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ లో కూడా మెరిసింది. 'దేశీ', 'చోరి' ఐటమ్ నెంబర్స్ లో తన డాన్స్ తో ఆకట్టుకుంది.

## అందాల ప్రణీత స్టైలిష్ షో

కన్నడ మూవీ 'పోర్కి'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. 2010లో 'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా బావా సినిమాలో ఆఫర్ దక్కించుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ప్రణీత తమిళ్‌లో ఉదయన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడం, తెలుగు, తమిళ్ భాషల్లో వరుస సినిమాలు చేసిన ప్రణీత సుభాష్ సౌత్ ఇండియాలో మంచి పేరు దక్కించుకుంది. పవన్ కళ్యాణ్‌తో నటించిన 'అత్తారింటికి దారేది' సినిమాతో టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ప్రణీత నిలిచింది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల కారణంగా ప్రణీత వార్తల్లో నిలుస్తూ ఉంది. ఈ అమ్మడు పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతూ ఉంది. గత ఏడాది ఈమె నటించిన తంకమణి, రమణ అవతారం సినిమాల్లో నటించింది. ఈ ఏడాదిలో రెండు మూడు సినిమాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పుడు రాబోతున్నాయి అనేది తెలియాల్సి ఉంది. ప్రణీత సుభాష్ హీరోయిన్‌గా కాకుండా ఈ మధ్య కాలంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ పలు సినిమాల్లో కనిపిస్తుంది. పెళ్లి చేసుకున్న తర్వాత కూడా ఇండస్ట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్న హీరోయిన్స్‌లో ప్రణీత సుభాష్ ఒకరు. ఈమె తెలుగులో చివరగా ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో నటించింది. ఆ సినిమాలో గెస్ట్ రోల్ అయినప్పటికీ సీనియర్ హీరోయిన్ కృష్ణ కుమారిగా మెప్పించింది. ప్రణీత సినిమాలతోనే కాకుండా రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. వయసు పెరుగుతున్నా, తల్లి అయినా కూడా ప్రణీత చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి ప్రణీత అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు ప్రణీత కళ్లలో మెరుపు కనిపిస్తుందని అంటున్నారు.

# పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలి

## హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ నిరుద్యోగులను ఉపాధికి దూరం చేస్తోందని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య ఆరోపించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ... మూతపడిన సిమెంట్ పరిశ్రమను తిరిగి తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేలా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా చట్టం తేవాలని పేర్కొన్నారు. ప్రేమ సేవ, నాలెడ్జ్ పవర్, ఎడ్యూకేషన్ సెల్యూషన్ ఆ అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్ట్ జడ్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని సత్కరించారు. అదిమ సమాజం నుంచి ఆధునాత సమాజానికి





నాలెడ్జ్ పవర్ అనే అంశాన్ని ఏకీభవించకుండ ఉండని వారే లేరని అన్నారు. ప్రతి జీవితో సేవ, ప్రేమ స్వభావాలుంటాయని తెలిపారు. న్యాయవాదులు వారి ఆలోచనలకు పదునుపెడుతూనే పలు అంశాల వైపు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివరాం ప్రసాద్, న్యాయమూర్తులు హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

**రైతు కుటుంబాన్ని పరామర్శించిన చంద్రకుమార్**

నిర్మల్ జిల్లా మాయాపూర్ గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు భీమన్న (40) కుటుంబాన్ని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ శుక్రవారం పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఆత్మహత్య పరిష్కారం కాదన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకులించకపోవడం వల్ల పంటలు నష్టపోయిన రైతులు ఆత్మహత్య చేసుకోవడం సరికాదన్నారు. ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని గుర్తించాలన్నారు. ఆపదలో ఉన్నవారికి తోటి వారు తోడ్పాటునందిచాలన్నారు. భీమన్న కుటుంబానికి రూ. 10, 000 చెక్కు సాయంగా అందజే శారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తేనే వ్యవసాయం లాభసాటి అవుతుందన్నారు.



# బాలికల వసతి గృహం తనిఖీ

### వసతులను పరిశీలించిన కమిషనర్ టీ రమేష్

### విద్యార్థులతో కలిసి భోజనం

**బెల్లంపల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ టి రమేష్ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు.. ఈ సందర్భంగా భాగంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సమీక్షించి, ప్రస్తుత సదుపాయాలను పరిశీలిం చారు. కమిషనర్ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసంమైన అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం ఏర్పాటుకు అవసరమైన సూచనలు చేశారు. కమిషనర్ రమేష్ హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆత్మీయతను పెంపొందించే ప్రయత్నం చేశారు.మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ సాయి కిరణ్, టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ జి. సునీల్ పాల్గొన్నారు.

### జనహిత పాదయాత్రను

# జయప్రదం చేయండి

### పీసీసీ కార్యదర్శి రాంగోపాల్

**నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకున్నందుకు ఏఐసీసీ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీనాక్షి నటరాజన్ జిల్లాలో జనహిత పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంగోపాల్ మాజీ మంత్రి ఏ ఇంద్రకన్ రెడ్డి డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు తెలిపారు శుక్ర వారం నిర్మల్ విశ్రాంతి పనులు ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 3న జనహిత పాదయాత్ర బాధలు గుర్తు నుంచి ఖానాపూర్ చేరుకొని నాలుగు తారీఖున ఖానాపూర్ నియోజకవర్గంలో పాదయాత్ర ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇందులో వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జనత పాద యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్జుమత్ అలీ భీమ రెడ్డి అబ్దుల్ ఆది ధర్మాజీ రాజేందర్ గంగ్రత్ ఈశ్వర్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్‌పై పీడీ యాక్ట్ నమోదు

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

రౌడీయిజానికి పాల్పడుతున్న షేక్ సలీంపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని బంగారిగూడకు చెందిన నిందితుడు షేక్ సలీంపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు తరలించినట్లు చెప్పారు. షేక్ సలీంపై హత్య, రౌడీయిజం, కిడ్నాప్, బెదిరింపుల కేసులు ఉన్నాయన్నారు. వన్‌టౌన్, రూరల్, మావల పోలీస్ స్టేషన్లో ఇతనిపై 8 కేసులు నమోదయాయన్నారు.



# తల్లిపాలే బిడ్డ ఎదుగుదలకు కీలకం



**ముథోల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

తల్లిపాలే బిడ్డ ఎదుగుదలకు కీలక మని నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అ హ్మద్ అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మాసం లో నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం బైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టాక ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలే పట్టాలని, తల్లిపాలతో బిడ్డకు అందాల్సినటువంటి అన్ని పోషకాలు అంది, బిడ్డ ఎదుగుదలకు తోడ్పడు తుందనీ అన్నారు. బిడ్డ పుట్టాక అరగంట తర్వాత ఇచ్చే ముర్రుపాలు వలన, బిడ్డను ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మెదడు షార్ప్‌గా పనిచేస్తుందన్నారు. అలాగే వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధు ల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆశలను, డాక్టర్స్ ను సూచించారు. ఆస్పత్రి పలు విభాగాల పనితీరు పరిశీలించీ, అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బంది కలిగించకుండా సమయపా లను కచ్చితంగా పాటించాలని డాక్టర్స్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ రాజేందర్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కాశీనాథ్, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశ సిబ్బంది ఉన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి జులై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో 48 మంది బాలకార్మికులను సంరక్షించడం జరిగిందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలతో పాటుగా , బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 01 జులై మొదలయి 31 జులై వరకు, 48 మంది బాల కార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని, వీరిలో అసిఫాబాద్ డివిజన్ నుంచి 25 మంది (25 మంది బాలురు),కాగజ్ నగర్ డివిజన్ 23 మంది పిల్లలను (22మంది బాలురు, 01 బాలిక) రెస్క్యూ చేసినట్టు తెలియజేశారు. 18 సంవత్సరాల లోపు లను పనిలో పెట్టుకుని వారికి పనిచేస్తున్న వారిపై 03 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేస్తినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారీగా లేబర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, హెల్త్, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల మరియు పోలీస్ అధికారులతో కలపి టీంలు ఏర్పాటు చేసి జిల్లాలో విస్తృతంగా తనిఖీ చేయగా, 48 మంది బాల కార్మికులను సంరక్షించడం జరిగిందని తెలియజేశారు. సంరక్షించబడిన బాలల యొక్క పునరావాసం మరియు విద్యను కల్పించేలా మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల కార్మికుల సమాచారం తెలిస్తే వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.





# అన్నా భావ్ సాఠే సేవలు మరువలేనివి

### నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

తన ఎన్నో రచనలతో సాహిత్య రంగానికి అన్నా భావ్ సాఠే చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, అణగారిన వర్గాలను చైతన్య పరిచిన గొప్ప వ్యక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. ప్రముఖ సాహిత్య సామ్రాట్ అన్నా భావ్ సాఠే 105వ జయంతి వేడుక సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆ మహనీయునికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఆదిలాబాద్ లో చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ఆ మహనీయుని విగ్రహానికి బీజేపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నా భావ్ సాఠే జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించా లని డిమాండ్ చేశారు. ఆ మహనియునికి భారతరత్న అవార్డు అంధించాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

**ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన సాఠే పుస్తకాలు : మాజీమంత్రి**

అన్నా భావ్ సాఠే రచించిన పుస్తకాలు ప్రపంచానికి ఎంతో స్ఫూర్తినిచ్చాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సాఠే జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్‌లోని ఆ మహనీయుని విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నాభావు సాఠే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించి, రక్తదానం చేసిన పలువురిని మాజీ మంత్రి అభినందించారు.

## గోదావరి జలాలపై
# ఆంధ్ర పాలకుల కుట్రలు

- బనకచర్ల కుట్రలు తిప్పికొడుతాం
- మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు...
- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సాగునీటి నిపుణుడు ప్రకాశ్
- ఆ ప్రాజెక్టును ఆపకుంటే తెలంగాణ ఎడారే
- మంచిర్యాలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంచిర్యాల-ఆసిఫాబాద్ జిల్లాల బీఆర్ఎస్వీ సదస్సు
- హాజరైన బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు..

**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

గోదావరి జలాలపై ఆంధ్ర పాలకులు మళ్లీ కు ట్రలు చేస్తు న్నారని, దానిని ఎదిరించి అడ్డుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, వాటర్ బోర్డు మాజీ చైర్మన్ వేముల ప్రకాష్ ద్వజమెత్తారు. నస్పూర్ ప ట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు రద్దు కోసం మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ బనకచర్ల ద్వారా తెలంగాణ నీటి హ క్కులను కొల్లగొట్టే కుట్రలు అడ్డుకోవాలన్నారు. ఆంధ్ర పాలక ప్రభుత్వం అక్రమంగా నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులను ఆపాలన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మాణం చే సి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్, బీజీపీ ఎం పీలు, మంత్రులు పార్లమెంట్ ఈ విషయంపై కొట్లాడాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్పటికీ చంద్రబాబు డైరెక్షన్‌లో నడుస్తోందని ఆరోపించారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి సాధిం



చుకున్నామని, మళ్లీ గోదావరి జలాలను కా పాడుకునేందుకు ఉద్యమానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ హ యాంలో తాగు, సాగు నీటికి అధిక ప్రాధాన్యత కల్పించి వ్యవసాయ రంగాన్ని మ రింతగా అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక పిల్లర్ వద్ద పగుళ్లు వస్తే దానిని రాజకీయం చేసారని ఆరోపించారు. ఈ సదస్సులు బీఆర్ఎస్ జిల్లా అ ధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, నాయకులు విజిత్ కుమార్, అక్కురి సుబ్బయ్య, గోగుల రవీందర్ రెడ్డి, దగ్గుల మధు, కందుల ప్రశాంత్, పల్లె భూమేష్‌లతో పాటు మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారులు ధ్రుపత్రాలు చూపించాలి

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో వివిధ నేరాలకు సంబంధించినవి మరియు దొరికిన వాహనాలు కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు 51 వాహనాలు యజమానులు తిరిగి తీసుకెళ్లడానికి ఆరు నెలల అవకాశం కల్పిస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలందరూ గమనించాలని జిల్లాలోని 21 పోలీస్ స్టేషన్లో పరిధిలో పోలీసుల ఆధీనంలో ఉన్న వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్నవి గుర్తుతెలియని వ్యక్తుల వదిలి వెళ్ళినవి కొన్ని నెలలుగా పోలీస్ స్టేషన్లో పేరుకుపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు 51 వాహనాలను గుర్తించడం జరిగిందని, ఆ వాహనాలను సరైన ధ్రువపత్రాలను సమర్పించడానికి ఆరు నెలలు అనగా 2026 సంవత్సరం జనవరి వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని యజమానులు పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు సరైన ధ్రువపత్రాలు సమర్పించి వాహనాలను తీసుకువెళ్లవచ్చని తెలిపారు. వాహనాల వివరాలు అనగా వాహన నంబర్లు ఇంజన్ నెంబర్లు తెలుసుకోవడానికి జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియా పేరుతో ఉన్న ఖాతాలలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఆరోనెల గడవు అనంతరం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మిగిలిన వాహనాలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు.

# కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జీ జస్టిస్ చంద్రయ్యను ఘనంగా సన్మానించారు. న్యాయవాదులు వారి ఆలోచనలకు పదును పెడుతూనే పలు అంశాల వైపు దృష్టి సారించాలని రిటైర్డ్ హై కోర్ట్ జస్టిస్ చంద్రయ్య సూచించారు. కేసులను త్వరతగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదుల పరస్పర సహకారంతోనే కేసులను తగ్గించొచ్చని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, న్యాయమూర్తులు శివరాం ప్రసాద్, హేస్సెన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్,న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ తరలింపు పై ప్రభుత్వానికి నివేదిస్తాం

**ఉట్నూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ హయత్ నగర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీను హైదరాబాద్ నుండి నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటకు తరలించడంపై ప్రభుత్వానికి ప్రజల విన్నపాన్ని నివేదిస్తామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఆదిమ గిరిజన కొలాం సేవ సంఘం ప్రతినిధులు కొలాం, మన్నే, చెంచులు లలో ఇంటర్ చదువుతున్నవారు దాదాపుగా 200 మంది హైదరాబాద్ హయత్ నగర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీలో హలో చదువుతూ అనేక రంగాలలో విజయం సాధించారని, ఐ. ఐ. టీ., ఎన్. ఐ. టి. సీట్లు సాధించి 5 సంవత్సరాలనుండి పి.వి.టి.జి. విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారని, ఈ కళాశాలను అకస్మాత్తుగా హైదరాబాద్ నుండి నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటకు తరలించినట్లయితే ఆదివాసి విద్యార్థులకు మరో 150 కిలోమీటర్ల దూరం భారం పెరుగుతుందని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టంగా ఉంటుందని



తెలుపుతూ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం ప్రతినిధులు అందించిన వెనక పత్రంపై గిరిజన సంక్షేమ కమిషనర్ తో మాట్లాడి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొడప సోనేరావు, మాడవి గోవిందరావు, టేకం లక్ష్మణ్, సిడాం అన్నిగా, మడవి నాగరావు, మడవి కిషన్, టేకం భీమ్ రావు పాల్గొన్నారు.



## క్వారీ దుర్గదేవిని దర్శించుకున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్

**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

హాజీపూర్ మండలం ర్యాలీగఢ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్గాదేవి (క్వారీ) అమ్మ వారిని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ దర్శించుకున్నారు. శుక్రవారం మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో సమావేశం సందర్భంగా మంచిర్యాల వచ్చిన ఆమె క్వారీ దుర్గ దేవి ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకుడు వివరించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం తో అర్చకులు సన్మానించారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లు కాలనీలో
# వనమహోత్సవం
### 150 మొక్కలు నాటిన స్థానికులు

**నిర్మల్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని బొమ్మరిల్లు కాలనీలో వనమహొత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానికులు పలు రకాల మొక్కలను నాటారు. కాలనీ అధ్యక్షుడు పోచయ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి రిదాన్ సాయి, భూషణ్, రవీందర్ రెడ్డి, సంపత్ కుమారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 150 మొక్కలు నాటారు. కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం సాగింది.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్‌నగర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని గన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల వివరాలు, గైర్హాజరు వివరాలు, వారు పాఠశాలకు రాకపోవడానికి గల



కారణాలను తెలుసుకొని విద్యార్థుల హాజరు, విద్య అబ్యాసనపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలపై ఇప్పటినుండే సన్నద్ధం చేయాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ డ్యూటీల్లో మెన్, ఉమెన్ అనే తేడా లేకుండా పనిచేయాలి





## శ్రీరాంపూర్ పీఎస్‌ను సందర్శించిన ఆర్ బివిఆర్ఆర్ డైరెక్టర్, అడిషనల్ డీజీ అభిలాష్ బిస్త్

**శ్రీరాంపూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆర్ బివిఆర్ఆర్ డైరెక్టర్, అడిషనల్ డీజీ అభిలాష్ బిస్త్ సందర్శించారు. డైరెక్టర్‌కు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఎస్సై సంతోష్ లు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఏఆర్ మహిళా సాయిధ దళ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి బాధితులు వచ్చినప్పుడు ఏ విధంగా వారిని రిసీవ్ చేసుకుంటున్నారు, వారి సమస్యలు ఏ విధంగా తెలుసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని రూమ్స్, లాకప్, వుమెన్, మెన్ బ్యారక్ పరిసరాలను, వాష్ రూమ్స్‌లను డైరెక్టర్ పరిశీలించారు, టెక్నికల్ రూం, సిసి కెమెరాలను పని తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదు పై సత్వరం స్పందించి సేవలు అందించాలన్నారు. డైరెక్టర్ వెంట మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, లక్ష్మి ప్రసన్న తదితరులున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఇంద్రవెల్లి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ





**ఇంద్రవెల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ఉచితంగా అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్నే ఫంక్షన్ లో ఇంద్రవెల్లి 9వేలు, సిరికొండ 251 మం డల అర్హులైన లబ్ధిదారులకు ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా నూతన ఆహార భద్రత కార్డులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటిడిఎ పీవో కుష్బూ గుప్తా తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందజేస్తామన్నారు. సన్న బియ్యంలో విటమన్ బి 12 తో పాటు అధిక పోషకాలు ఎక్కువగా ఉంటాయని సన్న బియ్యం తినడం వల్ల రక్త హీనాతో బాధపడే వారు మెరుగుపడి మనిషి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అమ్ముతూ పట్టుబడితే రేషన్ కార్డు రద్దు చేస్తామన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని రానివారు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపుల్ల నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ముకడే ఉత్తమ్, ఆర్డీవో స్రవంతి, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మ గూడలో లక్కేరావు వర్ధంతి

**పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్**

**లక్కేరావు మనువరాలు, మనువళ్ల చదువుల కోసం రూ. 50వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే**

**ఇంద్రవెల్లి, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

దివంగత ఆదిమ గిరిజన సలహా మండలి చైర్మన్ కనక లక్కే రావు ద్వితీయ వర్ధంతిని శుక్రవారం ఇంద్రవెల్లి మండలం తుమ్మగూడలో నిర్వహించారు. కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ హాజరై లక్కే రావు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ప్రజలకు లక్కేరావు చేసిన సేవలను స్మరించుకొన్నారు. లక్కేరావు మనుమరాలు, మనువళ్ల చదువుల కోసం రూ. 50 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాబాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## జనహిత పాదయాత్ర
# విజయవంతం చేయాలి

**పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలి**

**ఖానాపూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ఖానాపూర్ నియోజకవర్గంలో ఈ నెల 3వ తేదీన ప్రారంభమౌతుందని మండలంలోని బదన్ కుర్తి నుండి ప్రారంభమై పట్టణ కేంద్రంలో కూడ సాగనుందని కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున యువత తరలిరావాలని యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు పొద్దటూరి సమరసింహ రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాహుల్ దేవ్ కోరారు. ఉపాధ్యక్షుడు పరమేశ్వర్ రావ్, మండల అధ్యక్షులు వంశీ, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అంజీత్, శ్రీధర్ పాల్గొన్నారు.



# అన్నాభావ్ సాటే గొప్ప సంఘ సంస్కర్త

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్**

**ఉట్నూర్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

లోక్ సాహిర్, సాహిత్యవేత గొప్ప సంఘ సంస్కర్త అన్నాభావ్ సాటే అని ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మ భోజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ లో నిర్వహించినఅన్న బావు సాఠే 105వ జయంతి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. అన్న బావు సాఠే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనుల ఉన్నతికి కృషి చేసిన అన్న బావు సాఠే చిరస్మరణీయుడని కొనియాడారు. అన్నా బావు సాఠే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఫేక్ అటెండెన్స్ నమోదు
# పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ కార్యదర్శి యాప్‌లో.. ఫేషియల్ రికగ్నేషన్ కు బదులుగా ఫేక్ అటెండెన్స్ నమోదు చేసిన ఆదిలాబాద్ రూరల్ మండలం యశ్వంత్ గూడకు చెందిన పంచాయతీ కార్యదర్శి బోయర్ జగదీష్ ను సస్పెండ్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి రమేష్ తెలిపారు. సంబంధిత మండల పంచాయతీ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి కల్పన కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.